A) Let $|\bar{P}| = 7\quad |\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24\cos 90^0}$

R = $\sqrt{625}$
R = 25 units

అమ్మకానికి పోలీస్ వాహనాల టైర్లు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 164 పాత వాహనాల టైర్లు, ట్యూబులు, పాత విడి భాగాలు, బ్యాటరీలు విక్రయిస్తున్నామని సీపీ దుగ్గల్ తెలిపారు. 8న స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్‌లో నిర్ణయించే విక్రయాల్లో ఆసక్తిగల వ్యాపారులు పాల్గొనవచ్చన్నారు. హెడ్ క్వార్టర్‌లోని మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో ఉదయం 10 నుంచి టైర్ల అమ్మకం కోసం ప్రజల సమక్షంలో ఉంచుతామన్నారు. వివరాలకు కమిషనరేట్ ఆర్‌ఐ మధుకర్ (94407 95069)లో సంప్రదించాలని కోరారు.

సాంకేతికతను వినియోగించుకోండి

- ఎమ్మెల్యే పుట్ట మధు
- ట్రీ క్లంబర్ ఆవిష్కరణ
- సబ్సిడీపై అందజేస్తామని హామీ



ట్రీ క్లంబర్‌తో చెట్టు ఎక్కుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, నమస్తే తెలంగాణ: కుల వృత్తులపై ఆధారపడి జీవించే వారు సాంకేతికత పునికి పుచ్చుకోవాలని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంథని పట్టణంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద 'ట్రీ క్లంబర్'తో శుక్రవారం తాటి చెట్టు ఎక్కారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత ప్రత్యేక ప్రోత్సాహకం ఇస్తున్నదన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గీత కార్మికులు చెట్టు ఎక్కేందుకు పరికరం ఎంతో సౌకర్యంగా, రక్షణగా ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రభుత్వం కూడా ఈ పరికరాన్ని త్వరలో సబ్సిడీపై గీతాకార్మికులకు అందజేసే ఆలోచనలో ఉందన్నారు. ఎక్సైజ్ అధికారులు కూడా ఈ పరికరం గుంచి గౌడ్‌లకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. మంథని, ముత్తారం ఎంపీపీలు ఏగోళపు కమలశంకర్‌గౌడ్, అత్తె చంద్రమౌళి, మంథని సీఐ నటేష్, వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు మాచీడి సత్యానారాయణగౌడ్, మంథని, మహాముత్తారం టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొండా శంకర్, మార్క రాముగౌడ్, రేణుకా ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ తాటి శ్రీనివాస్(మధురం), గౌడ సంఘం నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, మాచీడి మోహన్‌గౌడ్, పూదరి సమ్మయ్యగౌడ్, గోడవేని లస్మయ్యగౌడ్, ఆరెల్లి కొమురయ్యగౌడ్, ఏగోళపు చిన్నశంకర్‌గౌడ్, తాటి లక్ష్మణ్‌గౌడ్, ఏగోళపు సమ్మయ్యగౌడ్, కోండ్ర వెంకటరమణ, తాటి సమ్మయ్యగౌడ్‌లతో పాటు పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

'మనోచైతన్య'కు ₹50వేల విరాళం

గోదావరిఖని టౌన్: మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రానికి ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ భారీ విరాళం అందించారు. 2017, ఏప్రిల్ 20న తన పుట్టిన రోజు నాడు కొప్పుల ఈశ్వర్ దంపతులు మనోచైతన్యలో నిర్వహించిన వేడుకల్లో ₹50వేలు విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. అనివార్య కారణాలతో తాను రాలేక తన సహచరుడు రాజేశ్‌తో ఆశ్రమ నిర్వాహకుడు కృష్ణకుమార్‌కు ₹50వేల విరాళాన్ని శుక్రవారం పంపించారు.

పొడిచెత్త@₹2

- 'స్వచ్ఛ సర్వేక్షన్' ర్యాంకు సాధనే లక్ష్యంగా నిర్ణయం
- పారిశుధ్యం మెరుగుకు బల్దియా ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం
- 13వ డివిజన్‌లో ప్రారంభించిన మేయర్
- చెత్తతో ఆర్థిక వనరులు: కొంకటి

రామగుండం కార్పొరేషన్: స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నగరంలో 'స్వచ్ఛ సర్వేక్షన్' కోసం ముమ్మర కసరత్తు జరుగుతుండగా, బల్దియా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ర్యాంకు సాధనే లక్ష్యంగా నిత్య కసరత్తు చేస్తున్న అధికారయంత్రాంగం, పాలకవర్గం నగరంలో పారిశుధ్య మెరుగుకు చెత్తను కొనుగోలు చేసి, ప్రజల ఆర్థిక వనరుగా మార్చాలని సంకల్పించింది. ఈ మేరకు కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని 13వ డివిజన్‌లో మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా విద్యానగర్‌లో నగరపాలక పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో పొడి చెత్త కొనుగోలు కార్యక్రమం నిర్వహించగా, మేయర్‌తో పాటు కమిషనర్ బోనగిరి శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడారు. వ్యర్థమనుకున్న చెత్తనే ఆర్థిక వనరుగా మార్చుకోవచ్చన్నారు. పొడి చెత్తను ప్రతి ఇంటి నుంచి కొనుగోలు చేసేందుకు పారిశుధ్య విభాగం సిబ్బంది వస్తారన్నారు. పొడి చెత్త కిలోకు ₹2 చెల్లిస్తారన్నారు. ఈ ప్రక్రియను నగరంలోని అన్ని డివిజన్లలో కొనసాగేలా చర్యలు తీసుకుంటామనీ, క్రమంగా కొద్దిరోజుల్లోనే నగరం పరిశుభ్రంగా తయారువుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయద్దనీ, అతిక్రమిస్తే కమిషనర్ చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నగర పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. ఇందులో కార్పొరేటర్ చిట్టూరి రాజమణి, నగరపాలక మేనేజర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు, పారిశుధ్య పర్యవేక్షకులు కిశోర్ కుమార్, పవన్ కుమార్, ఆడెపు శ్రీనివాస్, ఎండీ యూసుఫ్ ఉన్నారు.

పెద్దపల్లి - నిజామాబాద్

- సబ్సిడీ గొర్రెలు పక్కదారి
- జగిత్యాల జిల్లా గొల్లపల్లిలో పట్టివేత
- ఆరుగురిపై కేసు



గొర్రెలను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

గొల్లపల్లి: గొల్ల కురమల ఆర్థికాభివృద్ధికోసం ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలను లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటున్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి రెండు ఐచర్ వ్యాన్‌లలో నిజామాబాద్ జిల్లాకు 250 గొర్రెలను తరలిస్తుండగా గురువారం రాత్రి గొల్లపల్లి మండల పోలీసులు పట్టుకున్నారు. వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం గొల్లపల్లి, వెల్గటూర్ పశువైద్యాధికారు ప్రియాంక, అశోక్ పరీక్షించారు. వ్యాన్‌లలోని 250 గొర్రెల్లో 91 గొర్రెలు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చనవిగా గుర్తించారు. అమ్మకందారులు గొర్రెల చెవులకు వేసిన ఇన్సూరెన్స్ టాగులను తీసేసి విక్రయించారు. పెద్దపల్లి జిల్లా ఈశపేటకు చెందిన కొమురయ్య, జూలపల్లికి చెందిన రాములు నుంచి నిజామాబాద్‌కు చెందిన కిరణ్, సాయాజి గొర్రెలను కొనుగోలు చేసి వ్యాన్లు (ఏపీ 15ఎక్స్ 3342, టీఎస్ 02 యూఏ 8118)లో తరలిస్తుండగా పట్టుకున్నారు. కిరణ్, సాయాజీ, కొమురయ్య, రాములు, డ్రైవర్లు నాగేష్, శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు శంకర్ నాయక్ తెలిపారు.

మంథని

ntnews.com ntpdpl.com

ప్రజాసేవకే అంకితమవుతా..

■ 'మన ఊరు మన ఎమ్మెల్యే'లో మంథని ఎమ్మెల్యే పుట్ట మధు

రామగిరి : ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవకే అంకితమవుతానని ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. 'మన ఊరు మన ఎమ్మెల్యే'లో భాగంగా బేగంపేట నుంచి శుక్రవారం ప్రారంభించిన కార్యక్రమం నవాబ్‌పేట, నాగెపల్లి, రత్నాపూర్, పన్నూర్ దాకా కొనసాగింది. సాయంత్రం సెంటినరీకాలనీలో ముగింపు సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ, తాను పుట్టిన తర్వాత తల్లిదండ్రులను చూడలేదనీ, నియోజకవర్గ ప్రజలే తనకు తల్లిదండ్రులని వివరించారు. వారి దీవెనలతోనే ఎమ్మెల్యేనయ్యానని గుర్తు చేశారు. తనను ఆశీర్వదించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రులుగా ఉన్న వారు చేయని అభివృద్ధిని తాను ఎమ్మెల్యేగా గెలిచి, సీఎం కేసీఆర్ సహకారంతో మూడేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని వివరించారు. మరో వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే సారూ.. అని పిలిచేవారని గుర్తు చేశారు. బిడ్డా, తమ్మీ, అన్నా అని ఆప్యాయంగా పిలిపించుకునే భాగ్యం తనకే దక్కిందని పేర్కొన్నారు. నిత్యం తన ఇంట్లో రెండు వందల మందికి అన్నం పెడుతూ వారి ఆకలిని తీర్చడమే కాకుండా కష్టాల్లో పాలు పంచుకుంటూ నిత్యం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. తన తల్లి పుట్ట లింగమ్మ పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని చెప్పారు. మార్చిలో ట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



డప్పు చప్పుళ్లతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

లోంకకేశారంలో ప్రారంభం

ఈ నెల 1న రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని లోంకకేశారం నుంచి మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాననీ, ఈ కార్యక్రమాన్ని మంత్రి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారని ఎమ్మెల్యే తెలిపారు. ఉమ్మడి కమాన్‌పూర్ మండలం, రామగిరిలోని గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉందో తెలుసుకున్నానని చెప్పారు. వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి, పరిష్కరించానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సభ్యుడు మేకల సంపత్ యాదవ్, టీఆర్ఎస్ రామగిరి, కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షులు పూదరి సత్యనారాయణ గౌడ్, కిషన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు దాసరి రాయలింగు, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు మ్యాదవేన కుమార్, సర్పంచులు కెక్కర్ల సదానందం, ఎరుకల ఓదెలు, బొగె లింగయ్య, ఎంపీటీసీ సభ్యులు బుర్ర పద్మ, భూక్య ఆశాకుమారి, నాయకులు ఇనగంటి రామారావు, బుర్ర శంకర్ గౌడ్, కొట్టె ప్రభాకర్, ఆసం తిరుపతి, ఆరెల్లి కొమురయ్య గౌడ్, ధర్మల సంపత్, ఉదరి సదానందం, గోగుల సంతోష్, కలవేన సదానందం, గాజుల ప్రశాంత్, తాళ్లపల్లి నరేశ్, గౌతం శంకరయ్య, గారబొయిన నరేశ్‌యాదవ్, బూర్గు రాజు, ఇసంపల్లి రమేశ్, ఇజ్జగిరి భూమయ్య, అల్లం తిరుపతి తదితరులున్నారు.

యువకుడి రక్తదానం

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన ఛత్రపతి శివాజీ యువసేన సభ్యుడు ఆసం శ్రీకాంత్ ఆపదలో ఉన్న పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామానికి చెందిన కోట మనస్విని అనే చిన్నారికి శుక్రవారం రక్తదానం చేశాడు. అనారోగ్యంతో బాదపడుతున్న మనస్విని కుటుంబ సభ్యులు చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు రక్తం అవసరముందని సూచించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు కమాన్‌పూర్ ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు గన్నెవరపు రవిని సంప్రదించగా ఆ యువసేన సభ్యుడు శ్రీకాంత్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన శ్రీకాంత్‌ను ఆ సంఘం అధ్యక్షుడితో పాటు తోటి సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

మంథని డిపో ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

మంథని, నమస్తే తెలంగాణ: తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మంథని డిపో భోజన విరామ సమయంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బిల్లు తేవడాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. 1 ఏప్రిల్ 2017 నుంచి పే స్కేలు అమలు చేయాలని కోరారు. ధర్నాలో మంథని డిపో టీఎస్ఆర్టీసీ కార్యదర్శి కేకే రెడ్డి, అధ్యక్షుడు ఎంఏ. రహెమాన్, గ్యారేజ్ సెక్రెటరీ ఈకేఎం రావు, సదానందం, రవీందర్, కుతుబొద్దీన్, బీకే. స్వామి, ఖాదర్, ఈఎల్ రాజం తదితరులున్నారు.

ఆలయ భూమి స్వాధీనం

■ దేవాలయానికి ఎనిమిది గుంటలు అప్పగింత



భూమి వద్ద అధికారులు, స్థానికులు

మంథని, నమస్తే తెలంగాణ: మంథనిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో కొంతకాలంగా కబ్జాకు గురైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి చెందిన వ్యవసాయ భూమిని ఆలయ అధికారులు, పాలకవర్గ సభ్యులు శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకు న్నారు. ఎన్నో ఏళ్లుగా కబ్జాకు గురై పరాయిల ఆధీనంలోని భూమిని ఇరువైపులా ఉన్న వారి భూములను కొలిచారు. తిరిగి 8 గుంటలు స్వాధీనం చేసుకున్నారు. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు రెవెన్యూ, దేవాదాయ అధికారులు, పాలకవర్గ సభ్యులు భూమిని తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంథని ఎంపీపీ ఏగోళపు కమల శంకర్‌గౌడ్, ఆలయ పాలక మండలి సభ్యులు ఎం. శోభారాణి, వేల్పుల వెంకటేశ్, బ్రహ్మయ్య, తల్లం శ్రీనివాస్, ఆయల ఈఓ రాజ్‌కుమార్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహనశర్మ, ఆలయ సహాయకులు రవికిరణ్ పాల్గొన్నారు. చుట్టుపక్కల భూములు కలిగిన భూ యజమానులు మారుపాక రమేశ్, కడియాల రాజలింగు, మార్వాక ప్రమోద్, ఆకుల మల్లేశ్, కరెంటు మల్లయ్య, లోకే రాధాకిషన్, దేవాలయ అర్చకులు తిరువనంగం ఆదినారాయణచార్యులు తదితరులున్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

■ క్రికెట్ పోటీల ప్రారంభంలో టీఆర్ఎస్వై రాష్ట్ర నేత సునీల్ రెడ్డి



బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న సునీల్‌రెడ్డి

ముత్తారం: క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అనసూయమ్మ ట్రస్టు చైర్మన్, టీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి వివరించారు. ఆ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మంపల్లిలో మెగా క్రికెట్ టోర్నీని ఆయన శుక్రవారం బ్యా టింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నియోజవర్గంలోని యువ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ట్రస్టు ఆధ్వర్యంలో పోటీలు చేపట్టామని చెప్పారు. ఖమ్మంపల్లిలో చేపట్టిన ప్రస్తుత పోటీల్లో దాదాపు 32 జట్లు తలపడుతున్నాయని తెలిపారు. విజేత జట్టుకు రూ.15వేలు, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.ఐదువేలు, మిగతా వారికి షీల్డులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంథని జడ్పీ సభ్యురాలు మూల సరోజన, కమాన్‌పూర్ జడ్పీ సభ్యుడు గంట వెంకటరమణరెడ్డి, సీఎస్ఆర్ యువసేన మండలాధ్యక్షుడు కొయ్యాడ సతీశ్, మేకల మారుతి, ఖమ్మంపల్లి తదితరులున్నారు.

విస్తృతంగా ప్రచారం చేయాలి

మంథని: తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని టీఆర్ఎస్ యువనేత చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సూచించారు. నూతనంగా నియమించిన సీఎస్సార్ యువసేన మండలాధ్యక్షుల సమావేశాన్ని మంథనిలోని రాంరెడ్డి కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంథని జడ్పీ సభ్యురాలు మూల సరోజన, మహాదేవపూర్ మాజీ ఎంపీపీ అక్బర్‌ఖాన్, కమాన్‌పూర్ జడ్పీ మాజీ సభ్యుడు గంట వెంకటరమణారెడ్డి, సీఎస్సార్ మండలాధ్యక్షులు వీరవేన రాజేందర్, మేకల మారుతి, కొయ్యడ సతీశ్, ముడుతనపల్లి ప్రభాకర్, మాడెం ప్రవీణ్, కూపిరెడ్డి రాజిరెడ్డి, ముష్కె ఈశ్వరమ్మ, ముష్కె రాజన్న, అలుగువేణి కృష్ణవేణి, బాలాజీరావు తదితరులున్నారు.

'పక్షాళన'తో సమస్యల పరిష్కారం

■ రెవెన్యూ గ్రామసభలో మంథని తహసీల్దార్ సుధాకర్

మంథని రూరల్: భూ రికార్డుల ప్రక్షాళనతో ఏళ్ల తరబడిగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంథని తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. భట్టుపల్లి, కన్నాల, పందులపల్లి, పుట్టపాక, గుమూరు, మైదుపల్లి గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన రెండో విడత గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. రైతులు భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మంథని లింగయ్య, మాచిడి రమేశ్, అయిలి శ్రీనివాస్, పెట్టం రామస్వామి, డిప్యూటీ తహసీల్దార్ శివ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ అమృత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మణి, వీఆర్వోలు సమ్మయ్య, సైరాభాను, రాజమల్లు, రామన్న తదితరులున్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు

ముత్తారం: ఖమ్మంపల్లి, శుక్రవారంపేట, సర్వారంలో రెవెన్యూ గ్రామ సభలు కొనసాగు తున్నాయి. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా వచ్చిన దరఖాస్తులపై అధికారులు గ్రామస భల ద్వారా రైతులకు వివరిస్తున్నారు. దీంతో రికార్డుల్లో తప్పులుంటే సవరిస్తామని తహసీల్దార్ పుష్పలత శుక్రవారంపేటలో తెలిపారు. రైతులు భూ రికార్డుల్లో తప్పుల సవర ణ, పట్టాల కోసం వీఆర్వోను కలవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళి, ఆర్ఐ పోశం, వీఆర్వోలు షరీఫ్, శ్రీనివాస్, రామయ్య తదితరులున్నారు.



గ్రామసభలో రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు

వివాహాలకు దరఖాస్తు చేసుకోండి

■ టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొండ శంకర్



దరఖాస్తును స్వీకరిస్తున్న నాయకులు

మంథని రూరల్: పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్చిలో నిర్వహించనున్న సామూహిక వివాహల కోసం పేద కుటుంబానికి చెందిన యువతులు దరఖాస్తు చేసుకోవాలని టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొండ శంకర్ కోరారు. అడవిసోమన్‌పల్లిలో గొట్టం మల్లేశ్వరీని పెద్ద లక్ష్మణ్‌కు ఇచ్చి వివాహం చేసేందుకు నిశ్చయించారు. పేద కుటుంబం కావడంతో వారి వివాహన్ని ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించేందుకు మంథని ఎమ్మెల్యే పుట్ట మధు చొరవ చూపారు. ఎమ్మెల్యే పుట్ట మధు– సర్పంచ్ శైలజకు దంపతులకు మల్లేశ్వరీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కడారి సంపత్, నాయకులు గట్టు జనార్దన్, గట్టు సత్యనారాయణ, గుంటి లచ్చయ్య, పంగ సంపత్ తదితరులున్నారు.


సిటిజన్ ఫోరమ్ సమావేశం

మంథని, నమస్తే తెలంగాణ: సిటిజన్ ఫోరమ్ మండల స్థాయి మొదటి సమావేశాన్ని పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో శుక్రవారం నిర్వహించారు. మేడగోని వెంకటేశ్ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో జిల్లా సభ్యులు ఏ. శ్రవణ్ కమార్, సంపత్‌లు పాల్గొని మాట్లాడారు. సిటిజన్ ఫోరమ్‌ను గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సిటిజన్ ఫోరం జైళ్లశాఖ డీజీ వీకే సింగ్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని వివరించారు. సమాజంలో కుల, మతాలకు అతీతంగా మంచి మార్పు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సంజీవ్, శ్యాంసుందర్, రాజేశం, డిగంబర్, రాజ్ కుమార్, ఎండీ సర్వర్, సతీశ్, స్వామి, మనోజ్, రాహుల్, రామచంద్రారెడ్డి, రాజేశ్ తదితరులున్నారు.



చలో.. ఖేలో!

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు జిల్లా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్



వివిధ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు

రెజ్లింగ్ : బీ నవ్య, లక్ష్మీ ప్రసన్న, శ్రీవాణి, రమ్య, ఆర్ మహేశ్, బీ రాజేశ్వరి (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), బీ చంద్రమౌళి, ఎస్ పవన్ (సాహితీ జూనియర్ కళాశాల).
బాస్కెట్‌బాల్ : ఏ జయంతి, ఎస్ వైష్ణవి, జీ సంధ్య (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్),
జూడో : టీ మహేశ్ (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), **బాక్సింగ్ :** ఎస్ రస్వంతి (పారమిత హైస్కూల్).

శిబిరానికి ఎంపికవుతా



ఖేలో ఇండియాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ రానున్నది. మొదటిసారే అర్హత పోటీలకు కరీంనగర్ నుంచి 13 మంది క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అందులో 8 మంది రెజ్లింగ్‌కు చెందిన వారే ఉండడం సంతోషంగా ఉంది. శిబిరంలో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఎంపికవుతాననే నమ్మకం ఉంది.

- బీ రాజేశ్వరి, జాతీయ క్రీడాకారిణి

కోచ్‌ల తోడ్పాటుతోనే..



కోచ్‌ల తోడ్పాడుతోనే ఖేలో ఇండియా అర్హత పోటీలకు ఎంపికయ్యాం. ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి ఖేలో ఇండియాకు అర్హత సాధించారు. ఇప్పుడు మరింత ఎక్కువ సమయం కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. పోటీల్లో రాణిస్తామనే నమ్మకం ఉన్నది.

- నవ్య, జాతీయ క్రీడాకారిణి

ఆశయంతో సాధన చేస్తున్నా



పదో తరగతి పూర్తి కావడంతో క్రీడా పాఠశాలలో శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అయినా క్రీడలపై ఉన్న ఆసక్తితో బీసీ హాస్టల్‌లో ఉంటూ అంబేద్కర్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కోచ్ అశోక్ సార్ బాగా శిక్షణ ఇస్తున్నారు. శిబిరంలో చోటు సంపాదించడమే ఆశయంగా సాధన చేస్తున్నా.

- ఎస్ పవన్, జాతీయ క్రీడాకారుడు

గర్వంగా ఉన్నది..



ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక కావడం గర్వంగా ఉంది. ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూనే స్టేడియంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటున్నా. క్రీడా పాఠశాలలోనే డిగ్రీ వరకు అనుమతి లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

- చంద్రమౌళి, జాతీయ క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్ : ఒలింపిక్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు కరీంనగర్ క్రీడాకారులు ఎంపికై సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 71 మందిలో కరీంనగర్ క్రీడాపాఠశాలకు చెందినవారే 12 మంది ఉండడం విశేషం. వీరితో పాటు నగరంలోని పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొననున్నది.

ఎంపిక విధానం

దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో టాప్-8 విభాగంలో నిలిచిన వారిని గుర్తించి అర్హత పోటీలకు ఎంపిక చేస్తారు. ఢిల్లీలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు అర్హత పోటీలకు ఎంపికైన వారి మధ్య పోటీలు నిర్వహించి, ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక చేయనున్నారు. ఈ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకంగా ప్రతీ ఏడాది రూ.5 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు.

ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ

ఖేల్ ఇండియా ఎంపిక పోటీలకు జిల్లా నుంచి అర్హత సాధించిన వారిలో 8 మంది క్రీడాకారులు రెజ్లింగ్ విభాగంలోనే ఉండడంతో స్టేడియం ప్రాంగణంలోని ఇండోర్‌లో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీనియర్ రెజ్లింగ్ కోచ్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి జీ అశోక్‌కుమార్ నేతృత్వంలో శిక్షణ ఇస్తున్నారు. అర్హత పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందనీ, ఢిల్లీలో జరిగే శిబిరంలో ప్రతిభ చాటి ఒలింపిక్స్ భారత్‌కు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడతామని ఎంపికైన క్రీడాకారులు చెబుతున్నారు.

సత్తా చాటుతున్నారు..



కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే కొందరు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. జాతీయ పోటీల్లోనూ రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అన్ని సౌకర్యాలు అందుతుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 71 మంది ఎంపికకాగా, జిల్లాకు చెందిన వారే 13 మంది ఉండటం గర్వకారణం.


- జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి, సీనియర్ రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్

కఠోర శిక్షణ తీసుకుంటున్నా



ఖేలో ఇండియా అర్హత పోటీల శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో నాలుగు బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో రెండు కాంస్య పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో శిబిరానికి ఎంపికయ్యా. శిబిరానికి ఎంపికయ్యేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నా.

- శ్రీవాణి, జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారిణి



నేతన్నకు మెళకువలు

- పోటీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ
- ఉపాధితో పాటు సూచనలు, సలహాలు
- ప్రభుత్వ ప్రోత్సాహంపై కార్మికుల్లో హర్షం

చతికిలబడిన నేతన్నకు స్వరాష్ట్రంలో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వృత్తిలో మెళకువలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. పాతకాలానికి స్వస్తి పలికి పోటీ మార్కెట్‌ను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి, ఆరు సంఘాల్లోని నేతన్నలకు 18 రోజులుగా నిపుణలైన శిక్షకుల ద్వారా వేములవాడ చేనేత సహకార సంఘంలో శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. - వేములవాడ, నమస్తే తెలంగాణ

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, మామిడిపల్లి, హన్మాజిపేట, సిరిసిల్లలోని మహేశ్వర, మార్కండేయ, జగదాంబతో కలిపి 6 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 324 మంది నేత కార్మికులు ఉండగా ఇప్పటికే దాదాపు 280 మందికి పైగా ప్రభుత్వం జియో ట్యాగింగ్ కూడా చేసింది. ఇందులో వేములవాడ చేనేత సహకార సంఘం ఏడాదికి రూ.కోటికి పైగా వ్యాపారం చేస్తుండగా, మిగితా సంఘాలు దాదాపు రూ.కోటి వరకు వస్త్రాలను తయారుచేసి విక్రయిస్తున్నాయి.

పోటీ మార్కెట్‌కు అనుగుణంగా..

నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారంలో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని రాష్ట్ర చేనేత జౌలిశాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. 'చేనేత లక్ష్మి' లాంటి కార్యక్రమాల ద్వారా వస్త్రాల విక్రయాలను ప్రోత్సహిస్తూ వచ్చారు. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా పాలిస్టర్, తువ్వాలలు, లుంగీలు, బెడ్‌షీట్‌లు మాత్రమే తయారుచేస్తుండగా, పాత పద్ధతిని విడనాడి పోటీ మార్కెట్ తట్టుకునేందుకు మెళకువలు నేర్పిస్తున్నారు. ఇందులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లెనిన్, జాడ షర్ట్స్, లేపాక్షి హస్తకళకు సంబంధించిన వస్త్రాలను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో మారుతున్న విధానాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త వస్త్రాలను తయారుచేయడమే కాకుండా, ఆదాయం పెంచుకునేలా సూచనలు ఇస్తున్నారు. సాధారణ పాలిస్టర్ వస్త్రానికి రూ.20 వరకు కూలీ గిట్టుబాటు అవుతుండగా, లెనిన్ లాంటి వస్త్రాలను తయారుచేయడం ద్వారా మీటర్‌కు రూ.50 నుంచి రూ.70ల వరకు వచ్చే అవకాశం ఉండడంతో ఆ దిశగా శిక్షణ అందిస్తున్నారు. దీంతో పాటు కొత్త డిజైన్లు వేసే విధానంపైనా ప్రత్యేక డిజైనర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. రసాయనాల ద్వారా కాకుండా వ్యాట్, రియాక్ట్, సహజమైన రంగుల ద్వారా డైయింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణతో పాటు ఉపాధి

నేతన్నలకు శిక్షణ ఇస్తూనే పనిదినాల్లో దినసరి వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆరు సంఘాల పరిధిలోని 40 మందికి మొదటి దశలో డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ప్రతి రోజూ రూ.210లు అందించగా, శుక్రవారంతో ఈ శిక్షణ ముగిసింది.

మెళకువలు నేర్పించారు



చేసే పనిలో కొత్తదనాన్ని నేర్పారు. మార్కెట్‌లో వినియోగదారుడు కోరుకునే తీరును వివరిస్తూ శిక్షణలో మెళకువలు అందించారు.

-జీ రాఘవులు, చేనేత కార్మికుడు సిరిసిల్ల

శిక్షణ ఇవ్వడం అభినందనీయం



నేతన్నను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించడం సంతోషంగా ఉంది. వేతనం ఇస్తూనే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

- కొక్కుల భానుచందర్, చేనేత కార్మికుడు

శిక్షణతో పాటు ఉపాధి



కొత్త పద్ధతులు నేర్పుతూనే పనిదినాల్లో వేతనం కూడా ఇచ్చారు. చేస్తున్న పనిలోనే ఆదాయం గడించేలా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

-లింగయ్య, చేనేత కార్మికుడు వేములవాడ



చేనేత కార్మికులకు డిజైన్‌లలో శిక్షణ ఇస్తున్న నిత్యహర్షిణి

సహజ రంగులతో శిక్షణ ఇచ్చాం



హాని కలిగించని సహజ రంగులతో కొత్త వస్త్రాల తయారీపై శిక్షణ ఇచ్చాం. తక్కువ ధరకు దొరికే రంగుల ద్వారా కలిగే హానిని వివరిస్తూనే నూతన మెళుకువలు అందించాం.

- సత్యనారాయణ, డైయింగ్ శిక్షకుడు

మార్కెట్‌కు అనుగుణంగా ఆవగాహన



చేస్తున్న పనిలోనే పోటీ మార్కెట్‌ను తట్టుకునే విధంగా నేతన్నలకు ఆవగాహన కల్పించాం. వినియోగదారుడు కోరుకునే నూతన డిజైన్లు, మార్కెట్‌లో విక్రయాలు పెంచుకునే విధంగా శిక్షణ ఇచ్చాం.

-సత్యహర్షిణి, డిజైన్ శిక్షకురాలు

మూడేళ్ళ పాటు ఇస్తాం



క్లస్టర్ పరిధిలోని నేతన్నలకు మూడేళ్ల పాటు నూతన మెళుకువలు అందిస్తాం. ఆర్థికంగా బలపడేలా తయారుచేస్తాం. ఎక్కువ ఆదాయం వచ్చే వాటి గురించి సూచనలిస్తాం.

-జక్కని భాస్కర్ శిక్షకుడు, క్లస్టర్ ఎగ్జిక్యూటివ్



చలో చలో జల విహారానికి

- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్
- ప్రారంభించనున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ



ధర్మపురి, నమస్తేతెలంగాణ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. చారిత్రక ప్రాంతం కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటు శికారు షురూ కానున్నది. ప్రారంభోత్సవానికి మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరుకానుండగా, అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. 'శాతకర్ణి', 'పులోమావి' పేర్లతో తిరిగే రెండు బోట్లలో 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకైతే రూ.50, పిల్లలకు రూ.30గా ధర నిర్ణయించారు. త్వరలోనే 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతంగా గుర్తింపు పొందిన వెల్గటూర్ మండలం కోటిలింగాలలో జలవిహారానికి తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటైన బోట్లతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకోబోతున్నది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు బోట్ల విలువ దాదాపు రూ.కోటి ఉంటుందని అధికారులు వివరించారు. ఇక్కడ 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్, లేటెస్ట్ మోడల్ 'క్యాటరిన్ ఫాంటూన్' బోట్లతో పాటు మరో చిన్న అమెరికన్ స్పీడ్‌బోట్ చక్కర్లు కొట్టనున్నాయి. 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్‌కు 'శాతకర్ణి' అని నామకరణం చేయగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే 'క్యాటరిన్‌ఫాన్‌టూన్' బోట్‌కు 'పులోమావి' అని పేరు పెట్టారు. చిన్నసైజులో ఉన్న అమెరికన్ బోట్‌కు ఇంకా ప్రత్యేకంగా పేరు పెట్టలేదు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

కోటిలింగాల చరిత్రను చాటేందుకే..



కోటిలింగాల ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే ఈ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల చరిత్ర నలుదిశలా వ్యాపించేలా కృషి చేస్తాం. సీమాంధ్రుల పాలనలో కోటిలింగాల చరిత్ర పూర్తిగా మరుగున పడింది. ప్రస్తుతం ఎల్లంపలి జలాశయం బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరి బోటింగ్‌కు సౌకర్యంగా మారింది. పర్యాటకులు ఆహ్లాదకరంగా బోటింగ్ చేసేందుకు ప్రస్తుతం మూడు బోట్లు ఏర్పాటు చేశాం. కొద్ది రోజుల్లో చిల్డ్రన్ పార్క్, డీర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. క్షేత్రానికి దేశవ్యాప్త గర్తింపు వచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

త్వరలో ధర్మపురి-ఎల్లంపల్లి ప్యాకేజీ

పర్యాటకుల కోసం కోటిలింగాలలో ఏర్పాటు చేసిన శాతకర్ణి, పులోమావి బోట్లను కొద్దిరోజుల్లో ప్యాకేజీ ధర నిర్ణయించి ధర్మపురి- ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్య నడిపిస్తాం. కోటిలింగాలకు వచ్చిన పర్యాటకులు ఇటు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించుకోవడంతో పాటు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించవచ్చు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ చూపి, టూరిజం చైర్మన్ పేర్వారం రాములుతో మాట్లాడి ఈ బోట్ సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో కోటిలింగాలను గొప్ప పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

- జనార్ధన్, పర్యాటకశాఖ ఏజీఎం

శాతకర్ణి బోట్..

డీజిల్ ఇంధనంతో నడిచే శాతకర్ణి బోట్ 'వీ' ఆకారంలో ఉంటుంది. ఇది పురాతన మోడల్ బోట్. ఇందులో 50 మంది పర్యాటకులు గోదావరిలో జాలీట్రిప్ వేయవచ్చు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. ఈ ధరలో 15 నిమిషాలపాటు గోదావరిలో బోటు శికారు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా సందర్శకుల కోసం ఒక్కొక్కరికీ ఒక్కో లైఫ్‌జాకెట్ అందుబాటులో ఉంచారు. సందర్శకులు మక్కువ చూపితే ప్యాకేజీ ధరలో ఈబోట్ కోటిలింగాల నుంచి 16కిలోమీటర్ల దూరాన ఉన్న ఎల్లంపల్లి వరకూ నడుస్తుందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. పాతమోడల్‌లో ఉన్న ఈ బోట్ విలువ ఆ సమయంలోనే దాదాపు రూ.50లక్షల వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌ను కొద్ది రోజులు హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నడిపించారు. దీంట్లో డ్రైవర్‌తో పాటు ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఈ బోట్ దాదాపు 10అడుగుల ఎత్తు నీటిలోనే నడుస్తుంది. అందుకే దీనిని ప్యాకేజ్ ధరలో ఎల్లంపల్లి వైపు నడిపించేందుకు నిర్ణయించారు.



పులోమావి బోట్..

పెట్రోల్‌తో నడిచే ఈ క్యాటరిన్‌ఫాన్‌టూన్ బోట్‌లో 35 మంది పర్యటించవచ్చు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండే లేటెస్ట్ మోడల్ బోట్. ఇందులో కూడా పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. 15నిమిషాల పాటు గోదావరిలో పర్యటిస్తుంది. ఇందులోనూ లైఫ్‌జాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ బోట్ 8 అడుగుల లోతు ప్రాంతంలో కూడా ప్రయాణిస్తుంది. దీని విలువ దాదాపు రూ.40లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌లో డ్రైవర్, హెల్పర్ ఉంటారు. నీటి లోతు తక్కువ ఉండే ప్రాంతంలో కూడా నడిచే ఈ బోట్‌ను ప్యాకేజీ ధరలో రాయపట్నం, ధర్మపురి వరకూ నడిపిస్తామని అధికారులు తెలిపారు.



అమెరికన్ స్పీడ్ బోట్..

పెట్రోల్‌తో నడిచే అమెరికన్ మోడల్ స్పీడ్‌బోట్‌లో నలుగురు వ్యక్తులకు రూ.350టికెట్ ధర నిర్ణయించారు. ఒక్కరు ప్రయాణించినా అదే ధరగా వసూలు చేస్తారు. శాతకర్ణి, పూలోమావి బోట్లు 15నిమిషాల్లో తిరిగే దూరాన్ని ఈ బోట్ కేవలం 6నిమిషాల సమయంలోనే తిరిగివస్తుంది. ఇందులో జాలీట్రిప్ వేసేందుకు యువత ఎక్కువ ఇష్టపడుతుంది. దీని విలువ దాదాపు రూ.10లక్షల దాకా ఉంటుందని అధికారులు వివరించారు.





చలో.. ఖేలో!

వివిధ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు

రెజ్లింగ్ : బీ నవ్య, లక్ష్మీ ప్రసన్న, శ్రీవాణి, రమ్య, ఆర్ మహేశ్, బీ రాజేశ్వరి (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), బీ చంద్రమౌళి, ఎస్ పవన్ (సాహితీ జూనియర్ కళాశాల).
బాస్కెట్‌బాల్ : ఏ జయంతి, ఎస్ వైష్ణవి, జీ సంధ్య (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్),
జూడో : టీ మహేశ్ (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), **బాక్సింగ్ :** ఎస్ రస్వంతి (పారమిత హైస్కూల్).

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు జిల్లా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్



కరీంనగర్ స్పోర్ట్స్ : ఒలింపిక్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు కరీంనగర్ క్రీడాకారులు ఎంపికై సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 71 మందిలో కరీంనగర్ క్రీడాపాఠశాలకు చెందినవారే 12 మంది ఉండడం విశేషం. వీరితో పాటు నగరంలోని పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొననున్నది.

ఎంపిక విధానం

దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో టాప్-8 విభాగంలో నిలిచిన వారిని గుర్తించి అర్హత పోటీలకు ఎంపిక చేస్తారు. ఢిల్లీలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు అర్హత పోటీలకు ఎంపికైన వారి మధ్య పోటీలు నిర్వహించి, ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక చేయనున్నారు. ఈ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకంగా ప్రతీ ఏడాది రూ.5 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు.

ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ

ఖేల్ ఇండియా ఎంపిక పోటీలకు జిల్లా నుంచి అర్హత సాధించిన వారిలో 8 మంది క్రీడాకారులు రెజ్లింగ్ విభాగంలోనే ఉండడంతో స్టేడియం ప్రాంగణంలోని ఇండోర్‌లో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీనియర్ రెజ్లింగ్ కోచ్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి జీ అశోక్‌కుమార్ నేతృత్వంలో శిక్షణ ఇస్తున్నారు. అర్హత పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందనీ, ఢిల్లీలో జరిగే శిబిరంలో ప్రతిభ చాటి ఒలింపిక్స్ భారత్‌కు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడతామని ఎంపికైన క్రీడాకారులు చెబుతున్నారు.

సత్తా చాటుతున్నారు..



కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే కొందరు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. జాతీయ పోటీల్లోనూ రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అన్ని సౌకర్యాలు అందుతుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 71 మంది ఎంపికకాగా, జిల్లాకు చెందిన వారే 13 మంది ఉండటం గర్వకారణం.

- జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి, సీనియర్ రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్

శిబిరానికి ఎంపికవుతా



ఖేలో ఇండియాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ రానున్నది. మొదటిసారే అర్హత పోటీలకు కరీంనగర్ నుంచి 13 మంది క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అందులో 8 మంది రెజ్లింగ్‌కు చెందిన వారే ఉండడం సంతోషంగా ఉంది. శిబిరంలో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఎంపికవుతాననే నమ్మకం ఉంది.

- బీ రాజేశ్వరి, జాతీయ క్రీడాకారిణి

కోచ్‌ల తోడ్పాటుతోనే..



కోచ్‌ల తోడ్పాటుతోనే ఖేలో ఇండియా అర్హత పోటీలకు ఎంపికయ్యాం. ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి ఖేలో ఇండియాకు అర్హత సాధించారు. ఇప్పుడు మరింత ఎక్కువ సమయం కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. పోటీల్లో రాణిస్తామనే నమ్మకం ఉన్నది.

- నవ్య, జాతీయ క్రీడాకారిణి

ఆశయంతో సాధన చేస్తున్నా



పదో తరగతి పూర్తి కావడంతో క్రీడా పాఠశాలలో శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అయినా క్రీడలపై ఉన్న ఆసక్తితో బీసీ హాస్టల్‌లో ఉంటూ అంబేద్కర్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కోచ్ అశోక్ సార్ బాగా శిక్షణ ఇస్తున్నారు. శిబిరంలో చోటు సంపాదించడమే ఆశయంగా సాధన చేస్తున్నా.

- ఎస్ పవన్, జాతీయ క్రీడాకారుడు

కఠోర శిక్షణ తీసుకుంటున్నా



ఖేలో ఇండియా అర్హత పోటీల శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో నాలుగు బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో రెండు కాంస్య పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో శిబిరానికి ఎంపికయ్యా. శిబిరానికి ఎంపికయ్యేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నా.


- శ్రీవాణి, జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారిణి

గర్వంగా ఉన్నది..



ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక కావడం గర్వంగా ఉంది. ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూనే స్టేడియంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటున్నా. క్రీడా పాఠశాలలోనే డిగ్రీ వరకు అనుమతి లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

- చంద్రమౌళి, జాతీయ క్రీడాకారుడు



నేతన్నకు మెళకువలు

- పోటీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ
- ఉపాధితో పాటు సూచనలు, సలహాలు
- ప్రభుత్వ ప్రోత్సాహంపై కార్మికుల్లో హర్షం

చతికిలబడిన నేతన్నకు స్వరాష్ట్రంలో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వృత్తిలో మెళకువలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. పాతకాలానికి స్వస్తి పలికి పోటీ మార్కెట్‌ను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి, ఆరు సంఘాల్లోని నేతన్నలకు 18 రోజులుగా నిపుణలైన శిక్షకుల ద్వారా వేములవాడ చేనేత సహకార సంఘంలో శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- వేములవాడ, నమస్తే తెలంగాణ

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, మామిడిపల్లి, హన్మాజిపేట, సిరిసిల్లలోని మహేశ్వర, మార్కండేయ, జగదాంబతో కలిపి 6 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 324 మంది నేత కార్మికులు ఉండగా ఇప్పటికే దాదాపు 280 మందికి పైగా ప్రభుత్వం జియో ట్యాగింగ్ కూడా చేసింది. ఇందులో వేములవాడ చేనేత సహకార సంఘం ఏడాదికి రూ.కోటికి పైగా వ్యాపారం చేస్తుండగా, మిగితా సంఘాలు దాదాపు రూ.కోటి వరకు వస్త్రాలను తయారుచేసి విక్రయిస్తున్నాయి.

పోటీ మార్కెట్‌కు అనుగుణంగా..

నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారంలో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని రాష్ట్ర చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. 'చేనేత లక్ష్మి' లాంటి కార్యక్రమాల ద్వారా వస్త్రాల విక్రయాలను ప్రోత్సహిస్తూ వచ్చారు. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా పాలిస్టర్, తువ్వాలలు, లుంగీలు, బెడ్‌షీట్‌లు మాత్రమే తయారుచేస్తుండగా, పాత పద్ధతిని విడనాడి పోటీ మార్కెట్ తట్టుకునేందుకు మెళకువలు నేర్పిస్తున్నారు. ఇందులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లెనిన్, జాడ షర్ట్స్, లేపాక్షి హస్తకళకు సంబంధించిన వస్త్రాలను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో మారుతున్న విధానాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త వస్త్రాలను తయారుచేయడమే కాకుండా, ఆదాయం పెంచుకునేలా సూచనలు ఇస్తున్నారు. సాధారణ పాలిస్టర్ వస్త్రానికి రూ.20 వరకు కూలీ గిట్టుబాటు అవుతుండగా, లెనిన్ లాంటి వస్త్రాలను తయారుచేయడం ద్వారా మీటర్‌కు రూ.50 నుంచి రూ.70ల వరకు వచ్చే అవకాశం ఉండడంతో ఆ దిశగా శిక్షణ అందిస్తున్నారు. దీంతో పాటు కొత్త డిజైన్లు వేసే విధానంపైనా ప్రత్యేక డిజైనర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. రసాయనాల ద్వారా కాకుండా వ్యాట్, రియాక్ట్, సహజమైన రంగుల ద్వారా డైయింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణతో పాటు ఉపాధి

నేతన్నలకు శిక్షణ ఇస్తూనే పనిదినాల్లో దినసరి వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆరు సంఘాల పరిధిలోని 40 మందికి మొదటి దశలో డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ప్రతి రోజూ రూ.210లు అందించగా, శుక్రవారంతో ఈ శిక్షణ ముగిసింది.

మెళకువలు నేర్పించారు



చేసే పనిలో కొత్తదనాన్ని నేర్పారు. మార్కెట్‌లో వినియోగదారుడు కోరుకునే తీరును వివరిస్తూ శిక్షణలో మెళకువలు అందించారు.

-జీ రాఘవులు, చేనేత కార్మికుడు సిరిసిల్ల

శిక్షణ ఇవ్వడం అభినందనీయం



నేతన్నను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించ డం సంతోషంగా ఉంది. వేతనం ఇస్తూనే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

- కొక్కుల భానుచందర్, చేనేత కార్మికుడు

శిక్షణతో పాటు ఉపాధి



కొత్త పద్ధతులు నేర్పుతూనే పనిదినాల్లో వేతనం కూడా ఇచ్చారు. చేస్తున్న పనిలోనే ఆదాయం గడించేలా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

-లింగయ్య, చేనేత కార్మికుడు వేములవాడ



చేనేత కార్మికులకు డిజైన్‌లలో శిక్షణ ఇస్తున్న నిత్యహర్షిణి

సహజ రంగులతో శిక్షణ ఇచ్చాం



హాని కలిగించని సహజ రంగులతో కొత్త వస్త్రాల తయారీపై శిక్షణ ఇచ్చాం. తక్కువ ధరకు దొరికే రంగుల ద్వారా కలిగే హానిని వివరిస్తూనే నూతన మెళుకువలు అందించాం.

- సత్యనారాయణ, డైయింగ్ శిక్షకుడు

మార్కెట్‌కు అనుగుణంగా అవగాహన



చేస్తున్న పనిలోనే పోటీ మార్కెట్‌ను తట్టుకునే విధంగా నేతన్నలకు అవగాహన కల్పించాం. వినియోగదారుడు కోరుకునే నూతన డిజైన్లు, మార్కెట్‌లో విక్రయాలు పెంచుకునే విధంగా శిక్షణ ఇచ్చాం.

-సత్యహర్షిణి, డిజైన్ శిక్షకురాలు

మూడేళ్ళ పాటు ఇస్తాం



క్లస్టర్ పరిధిలోని నేతన్నలకు మూడేళ్ల పాటు నూతన మెళుకువలు అందిస్తాం. ఆర్థికంగా బలపడేలా తయారుచేస్తాం. ఎక్కువ ఆదాయం వచ్చే వాటి గురించి సూచనలిస్తాం.

-జక్కని భాస్కర్ శిక్షకుడు, క్లస్టర్ ఎగ్జిక్యూటివ్



చలో చలో జల విహారానికి

- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్
- ప్రారంభించనున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ

కోటిలింగాల చరిత్రను చాటేందుకే..



కోటిలింగాల ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే ఈ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల చరిత్ర నలుదిశలా వ్యాపించేలా కృషి చేస్తాం. సీమాంధ్రుల పాలనలో కోటిలింగాల చరిత్ర పూర్తిగా మరుగున పడింది. ప్రస్తుతం ఎల్లంపలి జలాశయం బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరి బోటింగ్‌కు సౌకర్యంగా మారింది. పర్యాటకులు ఆహ్లాదకరంగా బోటింగ్ చేసేందుకు ప్రస్తుతం మూడు బోట్లు ఏర్పాటు చేశాం. కొద్ది రోజుల్లో చిల్డ్రన్ పార్క్, డీర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. క్షేత్రానికి దేశవ్యాప్త గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్



ధర్మపురి, నమస్తేతెలంగాణ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. చారిత్రక ప్రాంతం కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటు శికారు షురూ కానున్నది. ప్రారంభోత్సవానికి మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరుకానుండగా, అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. 'శాతకర్ణి', 'పులోమావి' పేర్లతో తిరిగే రెండు బోట్లలో 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకైతే రూ.50, పిల్లలకు రూ.30గా ధర నిర్ణయించారు. త్వరలోనే 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతంగా గుర్తింపు పొందిన వెల్గటూర్ మండలం కోటిలింగాలలో జలవిహారానికి తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటైన బోట్లతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకోబోతున్నది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు బోట్ల విలువ దాదాపు రూ.కోటి ఉంటుందని అధికారులు వివరించారు. ఇక్కడ 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్డ్ బోట్, లేటెస్ట్ మోడల్ 'క్యాటరిన్ ఫాంటూన్' బోట్లతో పాటు మరో చిన్న అమెరికన్ స్పీడ్‌బోట్ చక్కర్లు కొట్టనున్నాయి. 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్డ్ బోట్‌కు 'శాతకర్ణి' అని నామకరణం చేయగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే 'క్యాటరిన్‌ఫాన్‌టూన్' బోట్‌కు 'పులోమావి' అని పేరు పెట్టారు. చిన్నసైజులో ఉన్న అమెరికన్ బోట్‌కు ఇంకా ప్రత్యేకంగా పేరు పెట్టలేదు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

త్వరలో ధర్మపురి-ఎల్లంపల్లి ప్యాకేజీ

పర్యాటకుల కోసం కోటిలింగాలలో ఏర్పాటు చేసిన శాతకర్ణి, పులోమావి బోట్లను కొద్దిరోజుల్లో ప్యాకేజీ ధర నిర్ణయించి ధర్మపురి- ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్య నడిపిస్తాం. కోటిలింగాలకు వచ్చిన పర్యాటకులు ఇటు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించుకోవడంతో పాటు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించవచ్చు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ చూపి, టూరిజం చైర్మన్ పేర్వారం రాములుతో మాట్లాడి ఈ బోట్ సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో కోటిలింగాలను గొప్ప పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

- జనార్ధన్, పర్యాటకశాఖ ఏజీఎం

శాతకర్ణి బోట్..

డీజిల్ ఇంధనంతో నడిచే శాతకర్ణి బోట్ 'వీ' ఆకారంలో ఉంటుంది. ఇది పురాతన మోడల్ బోట్. ఇందులో 50 మంది పర్యాటకులు గోదావరిలో జాలీట్రిప్ వేయవచ్చు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. ఈ ధరలో 15 నిమిషాలపాటు గోదావరిలో బోటు శికారు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా సందర్శకుల కోసం ఒక్కొక్కరికీ ఒక్కో లైఫ్‌జాకెట్ అందుబాటులో ఉంచారు. సందర్శకులు మక్కువ చూపితే ప్యాకేజీ ధరలో ఈబోట్ కోటిలింగాల నుంచి 16కిలోమీటర్ల దూరాన ఉన్న ఎల్లంపల్లి వరకూ నడుస్తుందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. పాతమోడల్‌లో ఉన్న ఈ బోట్ విలువ ఆ సమయంలోనే దాదాపు రూ.50లక్షల వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌ను కొద్ది రోజులు హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నడిపించారు. దీంట్లో డ్రైవర్‌తో పాటు ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఈ బోట్ దాదాపు 10అడుగుల ఎత్తు నీటిలోనే నడుస్తుంది. అందుకే దీనిని ప్యాకేజ్ ధరలో ఎల్లంపల్లి వైపు నడిపించేందుకు నిర్ణయించారు.



పులోమావి బోట్..

పెట్రోల్‌తో నడిచే ఈ క్యాటరిన్‌ఫాన్‌టూన్ బోట్‌లో 35 మంది పర్యటించవచ్చు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండే లేటెస్ట్ మోడల్ బోట్. ఇందులో కూడా పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. 15నిమిషాల పాటు గోదావరిలో పర్యటిస్తుంది. ఇందులోనూ లైఫ్‌జాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ బోట్ 8 అడుగుల లోతు ప్రాంతంలో కూడా ప్రయాణిస్తుంది. దీని విలువ దాదాపు రూ.40లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌లో డ్రైవర్, హెల్పర్ ఉంటారు. నీటి లోతు తక్కువ ఉండే ప్రాంతంలో కూడా నడిచే ఈ బోట్‌ను ప్యాకేజీ ధరలో రాయపట్నం, ధర్మపురి వరకూ నడిపిస్తామని అధికారులు తెలిపారు.






అమెరికన్ స్పీడ్ బోట్..

పెట్రోల్‌తో నడిచే అమెరికన్ మోడల్ స్పీడ్‌బోట్‌లో నలుగురు వ్యక్తులకు రూ.350టికెట్ ధర నిర్ణయించారు. ఒక్కరు ప్రయాణించినా అదే ధరగా వసూలు చేస్తారు. శాతకర్ణి, పులోమావి బోట్లు 15నిమిషాల్లో తిరిగే దూరాన్ని ఈ బోట్ కేవలం 6నిమిషాల సమయంలోనే తిరిగివస్తుంది. ఇందులో జాలీట్రిప్ వేసేందుకు యువత ఎక్కువ ఇష్టపడుతుంది. దీని విలువ దాదాపు రూ.10లక్షల దాకా ఉంటుందని అధికారులు వివరించారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం

SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
సినీటౌన్ - మియాపూర్
టివోలి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రిన్సిపాల్ మందలించాడనీ..

- జమ్మికుంటలో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం
- విద్యార్థి పెద్దపల్లి జిల్లా వాసి



చికిత్స పొందుతున్న విద్యార్థి

జమ్మికుంట: పాఠశాల ప్రిన్సిపాల్ మందలించాడని విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. పెద్దపల్లి జిల్లా బేగంపేటకు చెందిన గోవిందుల రమేశ్-సరితల కొడుకు శివప్రసాద్ స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్లాడు. సకాలంలో హాజరుకాలేదు. గురువారం మధ్యాహ్నం పాఠశాలలో చేరేందుకు వచ్చాడు. అయితే ఈ క్రమంలో ప్రిన్సిపాల్ మందలించాడు. దీంతో విద్యార్థి శివప్రసాద్ ఎలుకల మందు తాగి, అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన ఉపాధ్యాయుడు విద్యార్థిని ఆరా తీయగా, మందు తాగిన విషయాన్ని తెలిపారు. వెంటనే పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించి, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కాగా, శుక్రవారం ఉదయం విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులతో కలిసి విద్యార్థి సం ఘాల నాయకులు ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వైద్యశాలకు వచ్చి విద్యార్థి పరిస్థితిని చూసి, వైద్యులతో మాట్లాడారు. పాఠశాలలో విచారణ చేశారు. ఇదే సమయంలో స్కూలు ముందు బాధితులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగారు. యాజమాన్యం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ ఆందోళనకారులతో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తానని హామీ ఇవ్వగా, ఆందోళన విరమించి, ఠాణాలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. కాగా, ఈ సంఘటనపై పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా విద్యార్థి కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదనీ, ఎలుకల మందు బయటనే తాగి వచ్చాడని చెప్పారు. విద్యార్థి మాట్లాడిన మాటలు, సీసీ కెమెరా పుటేజీలో రికార్డు అయి ఉందని, నిజాలను ఎవరడిగినా నివృత్తి చేస్తామని వివరించారు.

ఆరు క్వింటాళ్ల బెల్లం పట్టివేత

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు శుక్రవారం ముమ్మర దాడులు చేశారు. పలు దుకాణాల్లో పెద్ద మొత్తంలో బెల్లం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. మంథని ఎక్సైజ్‌శాఖ సీఐ గురువయ్య ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేయగా, తోట శ్రీనివాస్, కోలేటి సతీశ్, కోలేటి బాపన్న, కోలేటి వేణు దుకాణాల్లోని ఆరు క్వింటాళ్ల బెల్లం నిల్వలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పెద్ద మొత్తంలో బెల్లం నిల్వలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. సమ్మక్క జాతర సందర్భంగా అనుమతులు లేకుండానే దుకాణదారులు బెల్లాన్ని దిగుమతి చేసుకుంటున్నారనీ, గుడుంబా తయారీదారులకు విక్రయించేందుకూ దిగుమతి చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఎక్సైజ్ ఎస్ఐలు సీహెచ్ నాగేశ్వర్ రావు, మురళీకృష్ణ ఉన్నారు.

కసరత్తు షురూ..

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఉమ్మడి రాష్ట్రంలో 2013 జూలైలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. పాలకవర్గాల పదవీకాలం మరో ఐదు, ఆరు నెలల్లో ముగుస్తుండడంతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ ఏడాది మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నది. పంచాయతీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నాగిరెడ్డి ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికలు ప్రారంభించి మే నెల చివరి వరకు నిర్వహించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా అధికారులు ఇందుకు తగ్గట్టుగా సిద్దంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సూచించారు. ప్రస్తుతం ఉన్న సర్పంచుల పదవీకాలం 2018 ఆగస్టుతో ముగుస్తున్నది. ఈ తరుణంలో పంచాయతీ ఎన్నికలు నిర్ణీత సమయం మేరకు నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో అనుకున్న సమయానికి కంటే ఎన్నికలు ముందే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చిన తర్వాత ఏప్రిల్‌లో ఎన్నికలు ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా మే నెల వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ సారి పంచాయతీ ఎన్నికలను గతంలో మాదిరిగానే పార్టీలకు అతీతంగా నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే అభ్యర్థుల ఖర్చుపై సైతం గట్టి నిఘా ఏర్పాటు చేయాలనీ, ఇందు కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలనీ, మొత్తంగా మూడు విడతల్లో నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. జిల్లాలో పోలింగ్ సిబ్బంది సరిపడా ఉంటే రెండు విడతల్లో లేదంటే మూడు విడతల్లో నిర్వహించడానికి జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.


సిద్ధమవుతున్న ప్రణాళిక..

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు. ఓటర్ల జాబితా సిద్ధం చేయడంతోపాటు కావల్సిన పోలింగ్ సిబ్బంది, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ వంటివి సమకూర్చుకునే పనిలో పడ్డారు. జిల్లాలో 205 గ్రామ పంచాయతీలు ఉండగా, 2070వార్డులు ఉన్నాయి. మొత్తం జనాభా 5లక్షల 28వేల 238కాగా, ఇందులో ఓటర్ల సంఖ్య 3లక్షల 64వేల 531. పురుష ఓటర్లు లక్షా 90వేల 265కాగా, మహిళా ఓటర్లు లక్షా 74వేల 235 మంది ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 2070 బ్యాలెట్ బాక్స్‌లతో పాటు మరో 10శాతం అదనంగా బాక్స్‌లు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎన్నికల నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

పల్లెలో రాజుకుంటున్న వేడి..

పంచాయతీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో పల్లెల్లో అప్పుడే వాతావరణ వేడెక్కింది. అయితే రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో కొందరు మల్లగుల్లాలు పడుతున్నారు. సర్పంచుగా పోటీ చేద్దామని భావిస్తున్న వారు ఇప్పటికే వ్యూహరచన చేస్తున్నారు. కుల సంఘాలను ఆకట్టుకోవడంతో పాటు యువత, మహిళలను ప్రసన్నం చేసుకునే పని పడ్డారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలుస్తామని ప్రకటించుకోవడంతో పాటు హామీలు సైతం ఇస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయితే ఇది మరింత వేడెక్కె అవకాశాలున్నాయి.

ఏర్పాట్లు చేస్తున్నాం..



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలు పెట్టాం. ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు కరీంనగర్‌లో సమావేశ నిర్వహించి, పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు కావాల్సిన సిబ్బంది, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బ్యాక్స్‌లతో పాటు ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నాం. ఎన్నికల సంఘం నుంచి ఎప్పుడు ఆదేశాలు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం.

- సుదర్శనం, జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లి

లైంగికదాడి కేసులో
ఇద్దరి అరెస్ట్

- విలేకరుల ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ హబీబ్ ఖాన్



అరెస్టు చూపుతున్న ఏసీపీ హబీబ్ ఖాన్, సీఐ రాములు

సుల్తానాబాద్: నాలుగు రోజులుగా సుల్తానాబాద్‌లో సంచలనం రేపుతున్న బాలికపై లైంగికదాడి కేసును పోలీసులు చేధించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నెల రోజుల క్రితం సుల్తానాబాద్ పట్టణంలోని ఓ కాలనీకి చెందిన బాలిక (16), మరో నలుగురితో కలిసి సమీప కనుకుల గుట్టల వైపు కట్టెపుల్లలు ఏరేందుకు వెళ్లగా, కదంబాపూర్ గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్, పెద్ది నగేష్ అటు వైపు కారులో వెళ్లారు. అక్కడ ఆ బాలిక కనిపించడంతో వెంట తెచ్చుకున్న కూల్‌డ్రింక్ బాటిల్లో నిద్రమాత్రల పొడిని కలిపి ఆమెకు తాగించడంతో స్పృహ కోల్పోయింది. దీంతో ఇద్దరు లైంగికదాడి చేసి, వారి వికృత చేష్టలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. విషయం వారి బంధువులకు తెలిసి తీవ్ర మనస్తాపానికిలోనై, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసులోని బాధ్యులైన కదంబాపూర్ గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్, పెద్ది నగేశ్‌ను అదుపులోకి తీసుకున్నారనీ, వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. శనివారం వారిని కోర్టులో హజరుపరుచనున్నట్లు వివరించారు. అలాగే వారికి సంబంధించిన సెల్‌ఫోన్‌లు, ఏపీ28-8777 నెంబర్ గల షిఫ్ట్ కారును సీజ్ చేసినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏసీపీతోపాటు సీఐ వడ్లూరి రాములు, ఎస్ఐ దేవేందర్ ఉన్నారు.

'మిషన్-4'కు సిద్ధం!

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మొదటి విడతలో 642, రెండో విడతలో 861, మూడో విడతలో 666 చెరువులకు అనుమతులు సాధించిన అధికారులు నాలుగో విడతలోనూ పెద్ద మొత్తంలో చెరువుల పునరుద్దరణకు పూనుకున్నారు. ఈ విడతలో కరీంనగర్‌లో 218, పెద్దపల్లిలో 176, జగిత్యాలలో 154, సిరిసిల్లలో 58 చెరువులను పునరుద్దరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు కరీంనగర్‌లో 20, పెద్దపల్లిలో 150, జగిత్యాలలో 88, సిరిసిల్లలో 43 చెరువులకు ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతులు లభించాయి. ఈ చెరువుల పునరుద్దరణకు ఇప్పటికే రూ.76.55 కోట్లు మంజూరు చేశారు. ఈ నెలలో మరిన్ని చెరువులకు పరిపాలనా అనుమతులు లభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 వరకు పరిపాలనా అనుమతులు లభించే పనులను ఫిబ్రవరిలో ప్రారంభించాలని ఈ నెల 4న హైదరాబాద్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి టీ హరీశ్‌రావు జిల్లా అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించిన వాటికి రీ ఎస్టిమెంట్లు సిద్ధం చేస్తున్నారు.

శరవేగంగా అనుమతులు..

నాలుగో విడత మిషన్ కాకతీయ పనులకు ప్రభుత్వం శరవేగంగా అనుమతులు ఇస్తోంది. నీటి పారుదల శాఖ అధికారులు సకాలంలో అంచనాలు రూపొందించి ఇవ్వడంతో గతేడాది నవంబర్ నెలాఖరు నుంచే చకచకా అనుమతులు లభిస్తున్నాయి. నవంబర్‌లో రూ. 11.60 లక్షలతో ఒక్క పని మంజూరు చేశారు. డిసెంబర్ 30న జీఓల ద్వారా రూ. 30 కోట్లా 33 లక్షల 18 వేలతో 112 చెరువులకు పరిపాలనా అనుమతులు లభించాయి. ఇక ఈ నెల 4న విడుదల చేసిన 6 జీఓల ద్వారా రూ.46 కోట్లా 11 లక్షల 6 వేలతో 188 చెరువులకు పరిపాలనా అనుమతులు లభించాయి. కరీంనగర్ జిల్లాకు రూ. 3.65 కోట్లతో 20, పెద్దపల్లిలో రూ. 44.92 కోట్లతో 150, జగిత్యాలకు 16,73 కోట్లతో 88, సిరిసిల్లకు రూ. 11.24 కోట్లతో 43 పనులకు అనుమతులు వచ్చాయి. వీటిలో కరీంనగర్ ఎస్ఈ పరిధిలో 19 పనులు ఉండగా ఆయా డివిజన్ల ఈఈల పరిధిలో మరో 282 చెరువుల పనులు ఉన్నాయి. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాకు 150 పనులు అత్యధికంగా మంజూరవగా, కరీంనగర్ జిల్లాకు 20 పనులు మాత్రమే మంజూరయ్యాయి. ప్రతిపాదించిన పనుల్లో ఈ నెల 15 వరకు ఒకట్రెండు జీఓల ద్వారా మరిన్ని పనులకు అనుమతులు లభించే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మూడు విడతల్లోనూ ప్రగతి..

చెరువుల పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం 2014-15లోనే శ్రీకారం చుట్టింది. ఆ ఏడాది మొదటి విడతలో రూ.233.49 కోట్లతో చేపట్టిన 642 పనుల్లో 630 పనులు పూర్తయ్యాయి. మిగతా చెరువుల పనులు 98 శాతం పూర్తయ్యాయి. వీటికి మత్తళ్లు, తూముల నిర్మాణం జరుగుతున్నాయనీ, ఈ నెలలో పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ఇక 2015-16లో రెండో విడతలో రూ.372.47 కోట్లతో చేపట్టిన 861 పనుల్లో ఇప్పటి వరకు 591 పనులు పూర్తి చేశారు. మిగతా పనులు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని వచ్చే మార్చిలో ఈ పనులు పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. మూడో విడతలో రూ.189.34 కోట్లతో చేపట్టిన 666 పనుల్లో 103 పనులు పూర్తయ్యాయనీ, మిగతా పనుల్లో 50 శాతం వచ్చే మార్చిలోగా పూర్తి చేస్తామని చెబుతున్నారు. రూ.123.25 కోట్లతో మంజూరైన 15 మినీ ట్యాంకు బండ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 4న హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లాకు మంజూరైన ట్రిపుల్-ఆర్ పనుల ను వచ్చే సెప్టెంబర్ వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లేదంటే చర్యలకు బాధ్యుల వుతారని చెప్పారు. నాలుగో విడత పనుల్లో కూడా ఎక్కడా పొరపాటు జరగకుండా టెండర్లు పిలవాలని అధికారులకు సూచనలిచ్చారు. ఎమైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా సాధ్యమైనంత తొందరలో పనులు ప్రారంభించి వానాకాలం సీజన్‌లోగా పూర్తి చేసి నీటిని నిలువ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఉపదేశించారు. పనులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తానని చెప్పారు.

సకాలంలో పనులు చేపడతాం..



మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు నాలుగో విడత పనులు సకాలంలో చేపట్టే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే ఉమ్మడి జిల్లా పరిధిలో 301 పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. త్వరలో మరిన్నింటికి వస్తాయి. ఈ నెల 15 నుంచి టెండర్లు పిలవాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. ఈ నెలాఖరులోగానీ, వచ్చే నెలలోగానీ పనులు చేపడతాం. మూడు విడతల్లో చేపట్టిన పనులు కూడా వేగంగా నడుస్తున్నాయి. మొదటి విడతలో మిగిలినవాటిని ఈ నెలలోనే పూర్తి చేస్తాం. రెండో విడత పనులు మార్చిలోగా, మూడో విడత పెండింగ్ పనులు అదే నెలలో 50 శాతం మేర పూర్తి చేస్తాం.

- పీఏ వెంకటకృష్ణ, ఎస్ఈ కరీంనగర్

జిల్లా..	మొత్తం చెరువులు	నాలుగో విడత లక్ష్యం	మంజూరైన పనులు	రూ. కోట్లలో
కరీంనగర్	1,490	272	20	3.65
పెద్దపల్లి	1,185	147	150	44.92
జగిత్యాల	1,226	161	88	16.73
సిరిసిల్ల	625	63	43	11.24

హమాలీ కార్మికుడి మృతి

ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్‌లోని ఉమా మహేశ్వర రైస్‌మిల్లులో రెంటు సద (30) అనే బీహార్‌కు చెందిన హమాలీ కార్మికుడు మృతి చెందాడు. వారం రోజుల క్రితమే తన స్వగ్రామమైన బీహార్‌లోని సమస్తేపూర్ జిల్లా కళ్యాణ్‌పూర్‌కు చెందిన ఆయన ఇక్కడకు వచ్చి పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం హమాలీ పని చేసిన ఒక్కసారిగా నీరసించిపోయి పక్కన కూర్చున్నాడు. తోటి కార్మికులు మంచినీళ్లు తాగించి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం అక్కడి నుంచి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతి చెందాడు. అయితే రైస్ మిల్లులో బస్తాలు మీద పడడంతోనే చనిపోయాడనీ, దీనికి బాధ్యత వహించాలని ఏఐవైఎఫ్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల వద్ద ఆందోళన చేశారు. సదకు భార్య, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు ఎన్టీపీసీ ఎస్ఐ చంద్రకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



సద మృతదేహం

బొగ్గు ఉత్పత్తిలో వేగం పెంచాలి

- రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగ్గట్లు వెలికితీయాలి
- రవాణాలోనూ ముందుండాలి
- ఎప్పటికప్పుడు నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలి
- కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి సిద్ధం కావాలి
- సింగరేణి సీఅండ్ఎండీ శ్రీధర్
- జనరల్ మేనేజర్లతో సమీక్ష


మాట్లాడుతున్న సీఎండీ

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: బొగ్గు ఉత్పత్తితో వేగం పెంచాలని సీఎండీ శ్రీధర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణిలోని ఆయా ఏరియా జనరల్ మేనేజర్లతో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొత్త గనులపై సైతం సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో ప్రగతిని సమీక్షించిన ఆయన మిగతా మూడు నెలల కాలంలో రోజూ 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సూచించారు. నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించాలని వివరించారు. పెరిగిన రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గు అందించాలని ఆదేశించారు. డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల్లో 420 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని తెలిపారు. మార్చి నాటికి మిగతా 90 రోజుల్లో మరో 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. డిసెంబర్ చివరి నాటికి గతేడాది కన్నా 9 శాతం వృద్ధితో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు. మిగతా మూడు నెలల కాలంలో ఇంకా 193 లక్షల టన్నుల రవాణా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఓవర్ బర్డెన్ డిసెంబర్ నెలాఖరుకు గతేడాదితో పోలిస్తే 28 శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్లు తొలగించామని తెలిపారు. మిగతా మూడు నెలల కాలంలో రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు.

నాలుగు గంటలపాటు..

త్వరలో ప్రారంభించనున్న కొత్త గనులపై ఆయన సంబంధిత ఏరియా జనరల్ మేనేజర్లతో సమీక్షించారు. గనుల ప్రారంభానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత పనులను కాలపరిమితి లోబడి పూర్తి చేయాలని సీఎండీ సూచించారు. అలాగే ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గని ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లపై కూడా నైనీ బ్లాక్ జీఎం విజయరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ప్రతి ఏరియా జనరల్ మేనేజర్‌తో గనుల వారీగా ఉత్పత్తి, రవాణా తదితర విషయాలను దాదాపు నాలుగు గంటల పాటు చర్చించారు. సమావేశంలో డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్, శంకర్, కిషన్‌రావు జీఎం(మార్కెటింగ్), జీఎం (పీపీ) ఆంథోనిరాజా, జీఎం (సీడీఎస్) జె.నాగయ్య, జీఎం(మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్) నాగేశ్వర్‌రావు, జీఎం(సీ.ఎం) వై. రాజేశ్వర్‌రెడ్డి, జనరల్ మేనేజర్ (ఓసీ గనులు) వైజీకే మూర్తి, జీఎం(భూగర్భ గనులు) వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

రామగుండం ట్రాఫిక్ సీఐ బాధ్యతల స్వీకరణ


సీఐ రమేశ్‌బాబు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ట్రాఫిక్ సీఐగా రమేశ్‌బాబు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో కొయ్యూరు, గోదావరిఖని వన్‌టౌన్‌లో ఎస్ఐగా పని చేసి ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీల్లో భాగంగా రామగుండం ట్రాఫిక్ సీఐగా బదిలీ అయ్యారు. ఈమేరకు ఆయన బాధ్యతలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వ్యాపార సంస్థలు, ప్రజలంతా సహకరించాలని సీఐ కోరారు. ట్రాఫిక్ ఫ్రీ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.

మూడేళ్లలో అనేక అభివృద్ధి పనులు

- ఎంపీపీ ఆడెపు రాజేశం
- పాలకుర్తిలో టీఆర్ఎస్ నాయకుల సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ

పాలకుర్తి: నియోజకవర్గంలో గత మూడేళ్లలో ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నారని ఎంపీపీ ఆడెపు రాజేశం తెలిపారు. పాలకుర్తిలో గ్రామ టీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కల్యాణలక్ష్మి, ఆసరా, ఒంటరి మహిళలు, వికలాంగుల పింఛన్లు అర్హులందరికీ వస్తున్నాయో లేదో పరిశీలించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లోని రోడ్లు, మురికికాల్వలు, ఇతర సమస్యలను ఆర్టీసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వివరించారు. ప్రస్తుతం ఇస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరా, రానున్న వేసవిలో రైతులకు అందజేసే ఎకరానికి రూ. నాలుగువేల ఆర్థిక సహాయం అర్హులకు చేరేలా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చిట్టబోయిన రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ నారాయణ గౌడ్, బొడ్డు రాయమల్లు, పొన్నం సత్తయ్య, ఎండీ ఫయాజ్, మాదాసు రాజేశం, గోంద్ర చందర్, నగునూరి రమేశ్, పన్నల శ్రీనివాస్, దాడి మహేశ్ తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు సన్మానం


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామగుండం రూరల్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కమిషన్ సభ్యుడు సుంకపాక దేవయ్యను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం కలిసి సన్మానించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు చెప్పారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాతంగి శ్రీనివాస్, నాయకులు పీఎం రాజు, జనార్దన్ ప్రసాద్ తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

పాలకుర్తి: పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన పుప్పాల భాగ్యలక్ష్మికి శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కు అందజేశారు. భాగ్యలక్ష్మి కూతురు వివాహం సందర్భంగా ప్రభుత్వం తరఫున కల్యాణలక్ష్మి పథకం ద్వార రూ.51000 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ వేణుగోపాల్, కన్నాల ఉపసర్పంచ్ పుప్పాల దయానంద్.. భాగ్యలక్ష్మికి చెక్కు అందజేశారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కొండంత అండతో తమ కూతురు వివాహానికి కల్యాణలక్ష్మి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.


చెక్కు అందిస్తున్న తహసీల్దార్

కుట్టు శిక్షణతో ఆర్థికంగా మేలు

- ఆర్జీ -3 సేవా సమితి అధ్యక్షురాలు వసుధ


మాట్లాడుతున్న వసుధ

రామగిరి : కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు ఆర్థికంగా మేలు చేకూరుతుందని ఆర్జీ -3 సేవా సమితి అధ్యక్షురాలు వసుధ పేర్కొన్నారు. ఆర్జీ -3 సేవా సమితి ఆధ్వర్యంలో రామగిరి మండలం రాజాపూర్‌లో శుక్రవారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, కుట్టు శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని వివరించారు. సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగానే ఆర్జీ- 3 సేవా సమితి ఆధ్వర్యంలో రాజాపూర్‌లో ఉచిత శిక్షణ ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఓసీపీ -2 ప్రాజెక్ట్ అధికారి హనుమకొండ వీరాస్వామి, సేవా సమితి సభ్యులు శోభా వీరారెడ్డి, అధికారులు శ్రీనివాస్, ధన్‌పాల్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ ఉగ్గె కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ పుల్లెల కిరణ్, నాయకులు కలవేన సదానందం, రౌతు సత్యనారాయణ తదితరులున్నారు.

ఈపీ ఆపరేటర్లకు 16 నుంచి కౌన్సెలింగ్

కొత్తగూడెం ప్రతినిధి, నమస్తే తెలంగాణ : ఈపీ ఆపరేటర్లకు ఈ నెల 16 నుంచి ప్రత్యేక కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ నిర్వహించనున్నారని టీబీజీకేఎస్ నాయకుడు ఆకునూరి కనకరాజు తెలిపారు. తన యూనియన్ ప్రాతినిధ్యం మేరకు సీనియర్ ఈపీ ఆపరేటర్లకు బదిలీలు నిర్వహించిన తర్వాత జూనియర్ ఆపరేటర్లకు కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్‌లు ఇవ్వనున్నారని వివరించారు. ఈ పద్ధతిలో రెండో విడత సింగరేణి వ్యాప్తంగా వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఈ ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 16న కొత్తగూడెం, మణుగూరు, ఆర్జీ-1, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాల్లో ఉదయం 11.30 గంటలకు సీనియర్ ఈపీ ఆపరేటర్లకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి జూనియర్ ఈపీ ఆపరేటర్లకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించి ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. మొత్తం 317 మంది ఈపీ ఆపరేటర్లు దరఖాస్తు చేసుకోగా సీనియర్లలో 105, జూనియర్లలో 105 మందికి బదిలీ పోస్టింగ్‌లకు అవకాశం లభిస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని ఈపీ ఆపరేటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

8న సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ

యైటింక్లయిన్ కాలనీ : కార్మికులకు 2016-2017 ఆర్థిక సంవత్సరం సీఎంపీఎఫ్ చిట్టీలను ఈ నెల 8న పంపిణీ చేయనున్నట్లు టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు సంఘం విన్నపం మేరకు యాజమాన్యం సీఎంపీఎఫ్ ఆఫీసు నుంచి కార్మికుల ఖాతా చిట్టీలను తెప్పించి పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కార్మికులు ఆయా గనులపై తమ ఖాతా చిట్టీలను తీసుకోవాలని కోరారు.

7న ఎఫ్ఐటీయూ జాతీయ మహాసభలు

యైటింక్లయిన్ కాలనీ : ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఎఫ్ఐటీయూ ఆలిండియా రెండో జాతీయ మహాసభలు ఈ నెల 7, 8 తేదీల్లో కలకత్తాలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు ఎండీ ఇస్మాయిల్, మహ్మద్ సిరాజొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ సిరాజొద్దీన్, లక్ష్మణాచారి, షేక్ మీరా, మహ్మద్ ఇస్మాయిల్ హాజరు కానున్నట్లు వివరించారు. ఈ సభకు 15 రాష్ట్రాల నుంచి 15వేల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

బిత్తిరి సత్తి సినిమా షూటింగ్

జ్యోతినగర్: బిత్తిరి సత్తి హీరోగా సినిమా షూటింగ్ శుక్రవారం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో జరిగింది. 'తుపాకీ రాముడు' పేరుతో నిర్మిస్తున్న సినిమాకు చిత్ర దర్శకుడు టి ప్రభాకర్. సత్తి తన పెళ్లి కోసం స్నేహితులతో కలిసి మ్యారేజి బ్యూరోకు వెళ్లి అమ్మాయిల ఫొటోలను చూసే సన్నివేశాన్ని చిత్ర దర్శకుడు చిత్రీకరించారు. అంతకుముందు సత్తి ఆటో డ్రైవర్ క్యారెక్టర్‌లో హీరోయిన్‌తో కలిసి ఆటోలో బుక్‌స్టాల్‌కు వెళ్లి బుక్స్‌ను కొనుగోలు, అనంతరం ఇద్దరు జ్యూస్ సెంటర్‌లో పండ్ల రసాన్ని తాగే సన్నివేశాన్ని చిత్రీకరించారు. హీరోయిన్ ప్రియ, కో ఆర్డినేటర్ దయా నర్సింగ్, నటుడు ఆజాద్, సాంకేతిక నిపుణులు ఉన్నారు.

పూజలు ప్రారంభం


ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ భీమునిపట్నం చిలుకలయ్యగుడి(సీతారామచంద్ర స్వామి) వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుడు గోవర్ధన సీతారామాచార్యులు స్వామి వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెప్యాల రామారావు, కమిటీ సభ్యులు కేశవరావు, మాధవరావు, వెంకటరామారావు, చెప్యాల శరత్‌రావు, సతీశ్‌రావు, రావికంటి ఈశ్వర్, శ్రీరామరావు, విఠల్‌రావు, సత్యనారాయణరావు, సీహెచ్ శ్రీపతిరావు తదితరులున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్ కాలనీ : గ్యాస్ కనెక్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ కోండ్ర స్టాలిన్ గౌడ్ కోరారు. ఈ నెల 31వ తేదీ దాకా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్టీపీసీలోని శ్రీమయి గ్యాస్ ఏజెన్సీలో రూ.3100 చెల్లించి కనెక్షన్ పొందాలని తెలిపారు. కనెక్షన్ కావాలనుకునే వారు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఒక పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకెళ్లి గ్యాస్ ఏజెన్సీలో సంప్రదించాలని కోరారు.

రామగుండం

ntnews.com ntpdpl.com

నేటి నుంచి వేములవాడకు స్పెషల్ బస్సులు

గోదావరిఖని టౌన్: గోదావరిఖని నుంచి వేములవాడకు శనివారం నుంచి ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు డిపో మేనేజర్ రవీందర్ తెలిపారు. సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం బస్సులు వేసినట్లు వివరించారు. గోదావరిఖని బస్టాండ్ నుంచి నేరుగా వేములవాడకు స్పెషల్ బస్సులు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు రూ.50, పెద్దలకు రూ.94 టికెట్ ధర నిర్ణయించామని చెప్పారు. రోజూ మధ్యాహ్నం 2 గంటలకు, రాత్రి 8 గంటలకు వేములవాడకు నేరుగా బస్సులు ఉంటాయని తెలిపారు.

సీపీని కలిసిన ఏఎస్ఐ

యైటింక్లయిన్ కాలనీ: పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్‌ను టూటౌన్ ఏఎస్ఐ వంక రామలక్ష్మి శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టూటౌన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ పదోన్నతి పొందిన ఆమె సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పందులను తరలించాలి

రామగుండం కార్పొరేషన్: నగరంలో ఉన్న పందులను రెండు రోజుల్లో దూరంగా తరలించాలని కమిషనర్ శ్రీనివాస్‌రావు పందుల యజమానులకు సూచించారు. గతంలో ఎన్నో సార్లు వారిని హెచ్చరించినా స్పందన లేదని గుర్తు చేశారు. ఈ సారి వారే తరలించకుంటే ప్రత్యేక బృందాలను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారే స్వయంగా తరలించుకుంటే ఎలాంటి సమస్యలుండవని లేని పక్షంలో పందుల యజమానులు నష్టపోయే ప్రమాదం ఉంటుందని వివరించారు. నగరంలోని ఇండ్ల మధ్య పందులు జీవనంతో రోగాలు ప్రబలే ప్రమాదాలు పెరుగుతుండడంతోనే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

డెత్ ఫ్రీజర్ కేంద్రం ఏర్పాటు

రాంమందిర్ ఏరియా: బాపూజీ నగర్‌లో డెత్ ఫ్రీజర్ కేంద్రాన్నితెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు యాసర్ల తిమోతి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిమోతి మాట్లాడుతూ, అందుబాటులో డెత్ ఫ్రీజర్స్ ఏర్పాటు చేసిన కాసాని మహేశ్‌ను అభినందించారు. వివరాలకు 99592 69365లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాసాని శ్రీనివాస్, కుందేళ్ల అశోక్, మహేశ్, శ్రావణ్, సతీశ్, కుమార్, మల్లేశ్, కిరణ్, శ్రీను ఉన్నారు.

జాతర ప్రదేశం సందర్శన

అంతర్గాం: ఈ నెల 31 నుంచి గోలివాడ గ్రామ శివారు గోదావరి నది వద్ద నిర్వహించ నున్న శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతర ప్రదేశాన్ని ఎస్ఐ ప్రమోద్ రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ మల్లారెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించారు. జాతర ప్రదేశంలో ఏపుగా పెరిగిన మొక్కల తొలగింపు, సమ్మక్క, సారలమ్మ గద్దెల తీరు, వసతులు తదితర అంశాలపై చర్చించి పలు జాగ్రత్తలపై సలహాలు, సూచనలిచ్చారు. ఆయన వెంట లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర రవి సంస్మరణ సభ

పాలకుర్తి: పాలకుర్తి మండలం కన్నాల జీడీనగర్‌కు చెందిన సూర రవి సంస్మరణ సభ శుక్రవారం జరిగింది. ప్రమాదంలో మరణించిన రవి నేత్రాలను వారి కుటుంబ సభ్యులు దానం చేయడంతో పలువురికి చూపు వస్తుందని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర రవి తల్లిదండ్రులు, భార్య రమ, సోదరుడు సమ్మయ్యను అభినందించారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు మేర్గు భీష్మాచారి, భువనగిరి రాజు, పృథ్వీ, సతీశ్‌గౌడ్, మేర్గు సారంగం తదితరులు పాల్గొన్నారు.

పలువురి పరామర్శ

సూర రవి దశదినకర్మ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవి కుటుంబాన్ని, సోదరుడు సూర సమ్మయ్యను ఓదార్చి, అండగా ఉంటామని పేర్కొన్నారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, శాప్ మాజీ చైర్మన్ ఎంఎస్ రాజ్‌ఠాకూర్, జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, కేశోరాం యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి, సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు పరామర్శించారు.



రవి కుటుంబీకులకు అభినందన పత్రం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఆదుకునేందుకు ముందుకురావాలి

- టీఆర్‌ఎస్‌వై నేత అరుణ్‌కుమార్
- వస్త్రమూట వ్యాపారుల ఆధ్వర్యంలో రూ.20వేల సామగ్రి వితరణ



సామగ్రి అందిస్తున్న అరుణ్‌కుమార్, నాయకులు

గోదావరిఖని టౌన్: అనాథ పిల్లలను ఆదుకునేందుకు ముందుకురావాలని వస్త్ర మూట వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షుడు, టీఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకుడు సోమారపు అరుణ్‌కుమార్ కోరారు. గోదావరిఖనిలోని ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమానికి రూ.20వేల విలువైన వస్తువులను వస్త్ర మూట వ్యాపారులు శుక్రవారం అందజేసి ఊదారతను చాటుకున్నారు. ఆశ్రమంలో జరిగిన కార్యక్రమానికి అరుణ్‌కుమార్ హాజరై మిక్సీ, ఆఫీస్ చైర్, నూతన వస్త్రాలు, బెడ్ షీట్లు, దుప్పట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, చిన్నా, చితక వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న వస్త్ర మూట వ్యాపారులు పెద్ద మనసుతో అనాథ పిల్లలను ఆదుకోవడాన్ని అభినందించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆడెపు రాజమౌళి, ఏ.రాజమౌళి, కోశాధికారి మహేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో సంఘం సలహాదారు వంగ వీరస్వామి, గాంధీ, పత్తిపాక సుదర్శన్, చింతకింది శంకరయ్య, బీఎల్ మూర్తి, జీ.లక్ష్మణ్, కే.అశోక్, టి.శ్రీనివాస్, జీ.రవి, కే.బుచ్చయ్య, ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

నాలుగో రోజుకు రిలే నిరాహార దీక్షలు



దీక్షలో కూర్చున్నవారికి దండలు వేస్తున్న జడ్పీ సభ్యురాలు

అంతర్గాం: రాయదండిలోని చిలుకల రామేశ్వరాలయానికి చెందిన భూముల పరిరక్షణ కోసం ఆలయ ఆవరణలో గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారానికి నాలుగో రోజుకు చేరింది. జడ్పీ సభ్యురాలు సంధ్యారాణి చేరుకొని దీక్షలో కూర్చున్న వారికి దండలు వేసి, సంఘీభావం ప్రకటించారు. అనంతరం తహసీల్దార్ హన్మంతరావుతో ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైతే కలెక్టర్ దేవసేన దృష్టికి తీసుకెళ్లి ఆలయ భూముల అక్రమ పట్టాల విషయమై ఆమెకు వివరిద్దామని చెప్పారు. దీక్షలో గుమ్మల సుమలత, మచ్చ రాయమల్లమ్మ, తోకల శంకర్, వెంకటస్వామి, సాయిచరణ్, గుమ్మల సురేశ్ కూర్చున్నారు.

టీఎంయూ నాయకుల ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

గోదావరిఖని టౌన్: గోదావరిఖని ఆర్టీసీ డిపో ఎదుట టీఎంయూ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ఎంవీఐ యాక్ట్ రవాణా చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మణ్, గుమ్మడి రవి, కేఎం రెడ్డి, శ్రీను, కేఆర్ రెడ్డి, తిరుపతి, లింగయ్య, చారి, శ్రీనివాస్, స్వామి, మూర్తి, ఆంజనేయులు తదితరులున్నారు. టీఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి ఆసిఫాబాద్‌లో యూనియన్ సమావేశానికి వెళ్తూ ఇక్కడి డిపోను సందర్శించారు. ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇప్పించేందుకు యూనియన్ కృషి చేస్తుందని చెప్పారు.

చిన్నారులకు దుస్తుల పంపిణీ

జ్యోతినగర్: ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో దీప్తి మహిళా సేవా సమితి సభ్యులు సాయి సేవా సమితి పాఠశాలలో చిన్నారులకు శుక్రవారం పాఠశాల యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలను సందర్శించిన దీప్తి సభ్యులు ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల విద్యార్థులకు కావాల్సిన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దీప్తి మహిళా సేవా సమితి అధ్యక్షురాలు దీపా దూబే పాఠశాలలోని 135మంది చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ దవాఖాన చీఫ్ మెడికల్ ఆఫీసర్ సశ్మిత డ్యాష్, సేవా సమితి ఉపాధ్యక్షురాలు గీతా ప్రసాద్, కార్యదర్శి పద్మశ్రీ తదితరులున్నారు.



చిన్నారులతో దీప్తి మహిళా సమితి సభ్యులు

'అత్తింటి వేధింపులతో మౌనిక మృతి'

ఫెర్టిలైజర్‌సిటీ: భర్త, అత్త,మామ అదనపు కట్నం కోసం వేధింపులతోనే తమ కూతురు మౌనిక మృతిచెందినట్లు ఆమె తల్లిదండ్రులు సుధాకర్, విజయ చెప్పారు. వారి వివరాల ప్రకారం.. నాలుగేళ్ల క్రితం మౌనికకు అశోక్‌నగర్‌కు చెందిన సతీశ్‌కు రూ.4 లక్షల కట్నం ఇచ్చి వివాహం చేశామనీ, అదనపు కట్నం కోసం పలుమార్లు వేధించడంతో మంథని మండలం ఆదివారంపేటలో ఉన్న రెండెకరాల భూమిని రూ.20లక్షలకు విక్రయించి సతీశ్ ఇల్లు నిర్మించేందుకు రూ.20లక్షలు ఇచ్చామని చెప్పారు. మరో రూ.10లక్షలు అదనంగా కట్నం తేవాలంటూ వేధించడంతో పాటు మౌనికను తమ ఇంటికి పంపించడంలేదని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు మౌనికను భర్త సతీశ్, మామ కేశవులు, అత్త చంద్రకళ కలిసి హత్య చేశారని ఆరోపించారు. ఏమీ తెలియకుండా ఉరేసుకున్నట్లు చెబుతున్నారని చెప్పారు. మౌనిక తండ్రి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త,మామలపై కట్నం వేధింపులు, హత్య కేసు నమోదు చేసినట్లు ఎన్టీపీసీ పోలీసులు తెలిపారు.

జడ్పీ సభ్యురాలికి సన్మానం

గోదావరిఖని టౌన్: జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణిని పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సంధ్యారాణి ఇటీవల సావిత్రిబాయి పూలే అవార్డు తీసుకోవడాన్ని పురస్కరించుకొని సప్తగిరి కాలనీలోని అక్షర విద్యాలయంలో పెరిక సంఘం ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోట కుమార్, కోట సృజన, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కయ్య, తెలుగు సినీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ కోట రాజు, మీసాల కృష్ణ, గౌస్ ఉన్నారు.

వీఆర్‌ఏల నిరసన ప్రదర్శన

పాలకుర్తి: పాలకుర్తి తహసీల్ కార్యాలయం ఎదుట మండలంలోని వీఆర్ఏలు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కామారెడ్డి జిల్లా పిట్ల మండలం కారేగాం వీఆర్ఊ బోయిన సాయిలును ఇసుక మాఫియా హత్యచేసిందంటూ ఆందోళన చేపట్టారు. బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలకురి తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వీఆర్ఏలు మహేశ్, సుమలత, రాజేశం, ప్రసాద్, తిరుపతి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లి పరిధిలోని గుంటూరుపల్లిలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ సీడీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ పల్లె శ్రీనివాస్ ప్రారంభించగా, పశు వైద్యులు ఏడీ బాలాజీ, డాక్టర్ ఖాన్, కళ్యాణి గ్రామంలోని 200 పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఉత్తమ రైతులను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు.

ఆర్థిక సహాయం

కమాన్‌పూర్: పేరపల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు ఆకుల రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, అతడి వైద్య ఖర్చుల కోసం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు శుక్రవారం రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సభ్యుడు మేకల సంపత్‌యాదవ్, నాయకులు కిషన్‌రెడ్డి, రామారావు, గాదె సదయ్య తదితరులున్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

యైటింక్లయిన్ కాలనీ: జిల్లా అభివృద్ధి ఫోరం ఆధ్వర్యంలో పోతన కాలనీలో శుక్రవారం ముగ్గుల పోటీలు చేపట్టగా, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్ హాజరయ్యారు. ముగ్గులను వీక్షించి బహుమతులు ప్రదానం చేశారు. ముగ్గులు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టేలా ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో గొడుగు రమేశ్, మేకల మలేశ్‌యాదవ్, గంటనారాయణ పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న వైద్యాధికారులు

- ఏఎన్‌ఎంల వాహనాల కోసం రుణ సదుపాయం
- అసంక్రమిత వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్

(కమాన్‌పూర్)

ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందనీ, పీహెచ్‌సీల్లో సౌకర్యాలు కల్పిస్తున్నదనీ, ఈ క్రమంలో వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలం దించాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌ల నిర్వహణ, డాటా ఎంట్రీలపై శిక్షణ కార్యక్రమంతో పాటు గ్రామీణ ప్రజలకు అందించాల్సిన వైద్య సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రాథమిక జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2011 నుంచి ఉన్న వివరాలను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను చేపట్టాలన్నారు. తప్పని సరిగా గ్రామాల వారీగా రోగుల ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనం కొనుగోలు కోసం రుణ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నట్లు చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మొదటి విడత ఈ నెల 28, 29,30 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామనీ, రెండో విడతలో భాగంగా మార్చి 4,5,6 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పన కోసం కలెక్టర్ నిధుల నుంచి ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 2.50 లక్షలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగంగా ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ఎన్సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజ్) కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమం జిల్లాలో కొనసాగుతుందన్నారు. అలాగే పెద్దపల్లి, మంథని, గోదావరిఖని కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే గోదావరిఖని ఏరియా దవాఖానలో టీబీ వైద్య పరీక్షల కోసం రూ. 25 లక్షల విలువైన అత్యాధునిక పరికరం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు యశోధ, కృపాబాయ్, జిల్లా మలేరియా అధికారి కేవీ నాగరాజు, మండల ప్రాథమిక వైద్యాధికారి రజని, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

శాతవాహనకు 12 బీ హోదా కల్పించండి : ఎంపీ



ధర్మేంద్రపాల్‌సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీ

కలెక్టరేట్: కరీంనగర్‌లోని శాతవాహన విశ్వ విద్యాలయానికి 12 బీ హోదా కల్పించాలని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ శుక్రవారం ఢిల్లీలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చైర్మన్ ప్రొఫెసర్ ధర్మేంద్రపాల్‌సింగ్‌ను కలిసి కోరారు. విశ్వ విద్యాలయాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. అలాగే కరీంనగర్‌లో మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తే ఉర్దూ మాట్లాడే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ క్యాంపస్‌ను తెరిపించేందుకు సహకరించాలని కోరారు. అనంతరం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ, రిజిస్ట్రార్ అర్చన ముద్గల్‌ను కూడా కలిసి విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కోర్సులకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు ఉన్నత విద్యాశాఖ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ పాపిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరమణ, శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి ఉన్నారు.

సభ్యులకు పార్టీ అండగా ఉంటుంది



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

- టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి
- ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలి
- బాధిత కుటుంబాలకు బీమా చెక్కుల అందజేత
- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కలెక్టరేట్: టీఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకున్నవారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందనీ, ఇందుకోసమే పార్టీ సభ్యులందరికి సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు బీమా సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. టీఆర్ఎస్‌లో సభ్యత్వం పొందిన సుల్తానాబాద్‌కు చెందిన విలాసాగరం శ్రీనివాస్, పెద్దపల్లి మండలం భోజన్నపేటకు చెందిన గుండేటి రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందారు. కాగా రూ.2లక్షల చొప్పున మంజూరైన బీమా చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎనిమిది మంది చనిపోగా, వారి కుటుంబాలకు అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఒక్కొక్కరికి రూ. 2లక్షల చొప్పున పార్టీ తరుపున బీమా సొమ్మును అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

పథకాల గురించి వివరించాలి

ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులపై ఉందని పథకాల గురించి గడపగడపకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. అంతుకుముందు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన పలువురు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. వార్డుల వారీగా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలపై సమీక్షించేందుకు ఈ నెల 7న పట్టణంలోని ఎంబీ గార్డెన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, వార్డు కమిటీ అధ్యక్షులు, సభ్యులు, వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరిన ముఖ్యులంతా హాజరుకావాలన్నారు. ఇక్కడ టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎరుకల రమేశ్, కౌన్సిలర్లు ఉప్పు రాజు, ఉప్పు రాజ్‌కుమార్, సైపుల్లాఖాన్, పస్తం హన్మంతు, మానుపాటి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు రామగిరి చంద్రమౌళి, సర్పంచులు ఆవుల రాజకిషన్ యాదవ్, రాజయ్య, ఎంపీటీసీ సూరశ్యామ్, నాయకులు సందనవేని రాజేందర్, పాల రామారావు, శ్రీగిరి శ్రీనివాస్, కల్వల తిరుపతి, కీర్తి రాజయ్య, చంద్రమౌళి, సరేశ్‌బాబు, కట్ట రాజానందం, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళకు బంగారం అందజేత



మహిళకు బంగారం అందిస్తున్న ఏసీపీ

సుల్తానాబాద్ : ఓ మహిళ ఆటోలో ప్రయాణిస్తూ పోగొట్టుకున్న బంగారాన్ని కొద్దిగంటల్లోనే పోలీసులు బాధితురాలికి అందజేశారు. వివరాలు.. మండలంలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన మహిళ శుక్రవారం గట్టెపల్లి నుంచి సుల్తానాబాద్‌కు ఆటోలో వచ్చింది. ఈ క్రమంలో తన ఐదు తులాల బంగారం ఉన్న బ్యాగ్‌ను స్థానిక తహసీల్ కార్యాలయం సమీపాన పోగొట్టుకుంది. సుల్తానాబాద్‌కు చేరుకున్న తరువాత ఆమె గమనించి బంధువుల సాయంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు సీసీ పూటేజీల ఆధారంగా మండల కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మరో మహిళకు దొరికినట్లు గుర్తించి ఆమెను సంప్రదించి బంగారాన్ని సేకరించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏసీపీ హబీబ్‌ఖాన్ చేతులు మీదుగా బాధిత మహిళలకు బంగారం అందించారు. కాగా చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ గౌరయ్యకు ఏసీపీ నగదు బహుమతిని అందించారు. ఇక్కడ సీఐ రాములు, ఎస్ఐ దేవేందర్, ఏఎస్ఐ భాగ్య ఉన్నారు.